
మందమర్రిలో సీఎం కేసీఆర్ సభాస్థలిని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

# భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలి

- బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, జైపూర్ ఏసీపీ మోహన్
- సభా ప్రాంగణం, పార్కింగ్, హెలిప్యాడ్ ప్రదేశాల పరిశీలన

మందమర్రి, నవంబర్ 5 : మందమర్రి పట్టణంలో ఈ నెల 7న సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, జైపూర్ ఏసీపీ మోహన్ పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో కలసి ఆదివారం సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని, వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ట్రాఫిక్ నియంత్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ట్రాఫిక్ సీఐ నరేశ్, మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్‌కుమార్, మందమర్రి, కాసిపేట, దేవాపూర్ ఎస్ఐలు చంద్రకుమార్, గంగారాం, ఆంజనేయులు, మందమర్రి, రామకృష్ణాపూర్ అదనపు ఎస్ఐలు హరిశేఖర్, స్వరూప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

## 'కాకా' కుటుంబం చేసిందేమీ లేదు

### మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్‌రావు


మాట్లాడుతున్న ఏపీఎస్ ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్‌రావు

మంచిర్యాలటౌన్, నవంబర్ 5: కాకా వెంకటస్వామితో పాటు ఆయన కుమారులు వినోద్, వివేక్‌లు తెలంగాణకు చేసిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే, ఏపీఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్‌రావు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకటస్వామి, వివేక్‌లు ఎంపీలుగా ఉన్న సమయంలో ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, వినోద్ మంత్రిగా ఉండికూడా ఈప్రాంతానికి ఒక పరిశ్రమను తీసుకురాలేదని, ఇక్కడ అనేక వనరులు ఉన్నప్పటికీ విశాఖలో స్టీలు ప్లాంటు డెవలప్ చేసుకున్నారని చెప్పుకొచ్చారు. తెలంగాణ యువతకు గానీ, స్థానికులకు గానీ ఎలాంటి ప్రయోజనం చేయలేదని, మళ్లీ ఎన్నికలు వచ్చిన సందర్భంగా ఓట్లరాజకీయం చేసేందుకు ఇక్కడకు వస్తున్నారని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తెలంగాణను అభివృద్ధి చేసేవారికే ఓటు వేయాలని కోరారు. కాకా కుటుంబానికి రాజకీయ జన్మనిచ్చిన ఈ ప్రాంతంలో ఒక్క ఫ్యాక్టరీ గానీ, ఇతర కంపెనీలు గానీ ఏర్పాటుచేయలేదని, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల ప్రజలు నమ్మిమోసపోవద్దని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు.


కాకో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్న గిరిజనులు


ఆలయం ఎదుట సామూహిక భోజనాలు

# దండారి సంబురం

- పద్మల్‌పురి కాకో ఆలయంలో అట్టహాసంగా వేడుకలు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అడవి బిడ్డలు
- సంస్కృతీ సంప్రదాయాల నడుమ పూజలు
- ఆటాపాటలతో మార్మోగిన గుడిరేవు తీరం
- ఆకట్టుకున్న గుస్సాడీ నృత్యాలు
- ఈ నెల 8న దర్బార్


పిండి వంటలు తయారుచేస్తూ...

దండేపల్లి, నవంబర్ 5 : చచోయ్ ఇట్ కోలారా.. దేనే దేనారా.. రేలా.. రేలా.. లాంటి ఆట పాటల నడుమ పద్మల్‌పురి కాకో ఆలయం వేదికగా దండారి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి తీరంలోని ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం పద్మల్‌పురి కాకో ఆలయంలో దండారి వేడుకలు ఆదివారం అంగరంగవైభవంగా నడుస్తున్నాయి. మహారాష్ట్ర కిన్వట్ జిల్లా జవార్ల, ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం అట్నగడ, జైనూర్ మండలం బూసిమెట్ల, సిర్పూర్(యూ) మండలం దోబా నుంచే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్‌కు చెందిన గిరిజనులు, మహిళలు సుమారు వెయ్యి మందికిపైగా ఆలయానికి చేరుకొని సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. దండారి ఉత్సవాల్లో భాగంగా రేలా.. రేలా.. అంటూ గుస్సాడి నృత్యాలు చేశారు. మహిళలు సంప్రదాయబద్ధంగా నృత్యాలతో సందడి చేశారు.

### ఉత్సవ వేదిక కాకో ఆలయం..

పద్మల్‌పురి కాకో ఆలయాన్ని దండారి ఉత్సవ వేదికగా ఆదివాసులు భావిస్తారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజల అనంతరం గుస్సాడి నృత్యాలు ప్రారంభించి, దీపావళి వరకు తమ తమ గూడేల్లో జరిగే ఉత్సవాల్లో పాల్గొంటారు. దీపావళి రెండు రోజుల తరువాత కొలబోడి కార్యక్రమం తరువాత ఉత్సవాలను ముగిస్తారు.

### నైవేద్యాల సమర్పణ..

దండారి ఉత్సవాల్లో భాగంగా పద్మల్‌పురి కాకోకు మహిళలు అతి పవిత్రతో నైవేద్యాలు తయారు చేశారు. పాయసంతో పాటు పెసలు, మినుములు, బబ్బెర గారెలు, అలాగే దంచిన బియ్యంతో తయారు చేసిన అరిసెలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం మేకలు, కోళ్లు బలిచ్చి ఆలయ సమీపంలో వంటలు చేసుకొని సామూహిక భోజనాలు చేశారు.

### గోదావరి తీరం వద్ద పుణ్యస్నానాలు..

దండారి ఉత్సవాల కోసం ఆలయానికి చేరుకున్న భక్తులు ముందుగా గోదావరికి కాలినడకన చేరుకున్నారు. అక్కడ పుణ్య స్నానాలు చేసి, నదీ జలాలతో అమ్మవారికి పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. పుణ్యస్నానాల అనంతరం గోదావరి వద్ద పూజలు చేశారు.

### అలరించిన గుస్సాడీ నృత్యాలు..

ఆలయ ఆవరణలో గుస్సాడీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నెత్తిన నెమలి పించంతో తయారు చేసిన టోపీ, కళ్లద్దాలు, భుజాన జింక తోలు, నడుము, కాళ్లకు గజ్జెలు ధరించి, చేతిలో కోల పట్టుకొని తప్పెట గూళ్ల వాయిద్యాలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గుస్సాడి నృత్యాలకు ముందు మహిళలు బొట్టు పెట్టి గుస్సాడీల ఆశీర్వాదం తీసుకున్నారు.

### ఈ నెల 8న దర్బార్..

ఆలయ కమిటీ సభ్యులు, గుస్సాడీలు సాంప్రదాయబద్ధంగా జెండాను ఆవిష్కరించి,ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం జెండా గద్దె వద్ద సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. ఈ నెల 8న గుస్సాడీ దర్బార్ నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుడిమెత సోము, సర్పంచ్ చిట్ల లింగవ్వ, మాజీ సర్పంచ్ చిట్ల మంజుభార్గవి, మాజీ ఎంపీటీసీ చిట్ల శ్రీనివాస్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# పెద్దయ్య దేవుడిని దర్శించుకున్న దివాకర్‌రావు

దండేపల్లి, నవంబర్ 5 : దండేపల్లి మండలం ఊట్ల దట్టమైన అటవీ ప్రాంతంలోని పెద్దయ్య దేవుడిని మంచిర్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, యువ నాయకుడు విజిత్ రావు స్థానిక నాయకులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. ఊట్ల గ్రామం నుంచి కొండలు, గుట్టలు దాటుకుంటూ.. కాలి నడకన చేరుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ఆరాధ్య దైవం పెద్దయ్య దేవుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, పాడి పంటలతో సంతోషంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు గురువయ్య, వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్లు కాసనగొట్టు లింగన్న, సురేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


పెద్దయ్య దేవుడిని దర్శించుంటున్న మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు


మాట్లాడుతున్న ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్

## విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలి

- ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్
- ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు మోటివేషన్ కార్యక్రమం

జన్నారం, నవంబర్ 5 : విద్యార్థులను సన్మార్గంలో నడిపించి మంచి పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పైడిపెల్లి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ట్రస్మా ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రముఖ ఎడ్యూకేటర్ గురుచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, ట్రస్మా నాయకులు మధుసూదన్‌చారి, రాజేశ్వర్‌గురుజీ, గోపీ, రాము, షబ్బీర్, సతీశ్, సతీశ్‌గౌడ్ పాల్గొన్నారు.